








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం , 04-10-2023 సంపుటి : 06 సంచిక : 33 పేజీలు : 8 వెల : రూ 3-00

# చంద్రబాబుకు మరోమారు నిరాశ

## క్వాష్ పిటిషన్ విచారణ 9కి వాయిదా మరిన్ని పత్రాలు సమర్పించాలని సిఐడికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ,అక్టోబర్3( : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు లాయర్లు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను మళ్లీ సోమవారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా హైకోర్టులో సమర్పించిన పత్రాలన్నీ సోమవారంలోపు తమకు కూడా సమర్పించాలని సీఐడీ తరపు న్యాయవాదిని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ కేసును కొట్టేయాలని కోరుతూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఇటీవల ఏపీ హైకోర్టు తిరస్కరించింది. ఆ తీర్పును సవాలు చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. మంగళవారం సుప్రీంకోర్టులో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ముందు వాదనలు జరిగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు, సిద్ధార్థ లుథ్రా, హరీశ్ సాల్వే, అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా చంద్రబాబుపై కేసు నమోదు చేశారని లాయర్ హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. రాజకీయ ప్రతీకారానికి వ్యతిరేకంగా సెక్షన్ 17ఏ తీసుకొచ్చారని.. ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా? లేదా? అన్నదే ప్రధానమని అన్నారు. ఆరోపణలు ఎప్పుడు వచ్చాయనేది కాదని.. కేసు నమోదు, విచారణ ఎప్పుడు అనేది చర్చించాలని హరీశ్ సాల్వే వాదించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనం సోమవారానికి 9వతేదీకి వాయిదా వేయడంతో వాదనలు కొనసాగించాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు న్యాయమూర్తులను కోరారు. ప్రస్తుతం చంద్రబాబు జైలులో ఉన్నారని, పరిస్థితిని అర్థం చేసుకోవాలని న్యాయమూర్తుల ముందు ప్రస్తావించారు. పబ్లిక్ సర్వెంట్స్ ఏదైనా కేసులో ఇరుక్కున్నప్పుడు పోలీసులు తామంతతాముగా వారిని విచారణ లేదా దర్యాప్తు చేయకుండా ఉండేందుకు సెక్షన్ 17ఏ వీలు కల్పిస్తుంది. ఆయన పై అథారిటీ నుంచి అనుమతి తీసుకున్న తర్వాతే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజా సేవకుడ్ని అరెస్టు లేదా విచారణ చేసే వీలు ఉంటుంది. అధికారంతో రాజకీయ ప్రతీకారం తీర్చుకొనే అవకాశం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సెక్షన్ 17ఏ ను తీసుకొచ్చారు. చంద్రబాబు తరఫున అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. కేబినెట్ నిర్ణయాలంటే అధికార నిర్వహణలో భాగమని అన్నారు. అధికార నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలకు రాజకీయ ప్రతీకార చర్యల నుంచి సెక్షన్ 17ఏ అనేది రక్షణ కల్పిస్తుందని అన్నారు. యశ్వంత్ సిన్హా

# ప్రజాస్వామ్యాన్ని భారాస కుటుంబస్వామ్యంగా మార్చేసింది: మోదీ



ఇందూరు: తెలంగాణ అభివృద్ధి కోసం భాజపా కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఆస్పత్రులు, కొత్త రైల్వే లైన్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు.ఎంతో మంది బలిదానాలతో తెలంగాణ సాకారమైందన్న మోదీ.. రాష్ట్ర ప్రజల సంపదను ఓ కుటుంబం దోచుకుంటోందని విమర్శించారు. ప్రజాస్వామ్య కుటుంబాన్ని భారాస కుటుంబ స్వామ్యంగా మార్చిందని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడిన ప్రతిఫలాన్ని ఒక కుటుంబమే అనుభవిస్తోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ తల్లులు, చెల్లెమ్మలు భాజపాను ఆశీర్వదించాలని ప్రధాని మోదీ కోరారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. ఇందూరు గిరిరాజ్ కళాశాలలో ఏర్పాటు చేసిన భాజపా జనగర్జన సభలో ప్రసంగించారు .కొన్ని రోజుల క్రితమే మహిళా రిజర్వేషన్ల చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. భరతమాత రూపంలో సభకు వచ్చిన మహిళలకు అభినందనలు తెలిపారు. "మహిళలు పెద్ద సంఖ్యలో రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. భవిష్యత్‌లో మరింత మహిళా శక్తిని మనం చూడనున్నాం. తెలంగాణ తల్లులు, చెల్లెమ్మలు ఓట్ల రూపంలో భాజపాను ఆశీర్వదించాలి. తెలంగాణ ప్రజల్లో ఎంతో శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు ఉన్నాయి. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత తెలంగాణదే" అని మోదీ అన్నారు.

# ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు చుక్కెదురు

## విచారణకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం తిరిగి హైకోర్టుకు చేరిన కేసు వ్యవహారం



న్యూఢిల్లీ,అక్టోబర్3( ఓటుకు నోటు కేసులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటు కేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రాదని, ఏసీబీ పరిధిలోకి రాదంటూ రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఇరు వర్గాల వాదనలు వినింది. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని, అన్నీ విషయాలు ట్రయల్ కోర్టుకు ఇచ్చామని తెలంగాణ ప్రభుత్వం తరపు లాయర్లు వాదించారు. ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదని, కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు వాదించారు. ఇరు వర్గాల వాదనల అనంతరం రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. దీంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి షాక్ తగిలినట్లు అయింది.టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిఓటుకు నోటు కేసు మళ్లీ హైకోర్టుకు వచ్చి చేరింది. ఓటుకు నోటు వ్యవహారంలో ఐదుగురు సాక్షులను ఒకే సారి క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణను ముగించింది. హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చినందున ఇకపై ఈ కేసు విచారణ సుప్రీంకోర్టులో అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. పిటిషన్‌పై తదుపరి నిర్ణయం హైకోర్టు పరిధిలో ఉంది కాబట్టి... విచారణను ముగిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనం ప్రకటించింది. దీంతో రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసు విచారణ హైకోర్టులో జరుగనుంది. కాగా.. ఓటుకు నోటు వ్యవహారంలో ఉన్న సాక్షులను విడి విడిగా క్రాస్ ఎగ్జామిన్ చేయాలని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి కలిపి క్రాస్ ఎగ్జామిన్ చేయాలన్న రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని ప్రత్యేక కోర్టు తిరస్కరించిన విషయం విషయం తెలిసిందే. ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రేవంత్ హైకోర్టులో సవాలు చేయగా.. స్థానిక కోర్టు నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులపై రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సాక్షులను ప్రశ్నించే విషయంలో రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటషన్‌పై 2021 మే నెలలో సుప్రీం కోర్టు విచారణ జరిపింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై ఐదు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని 2021 మే 28నజస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌ల ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ట్రయల్ కోర్టులో సాక్షుల క్రాస్ ఎగ్జామినేష్ జరగకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువరించలేదు. అదే విషయాన్ని ఈరోజు విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనానికి రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు తెలిపారు. గతంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించి హైకోర్టును రేవంత్ ఆశ్రయించారు. అసలు ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే రేవంత్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును రేవంత్ రెడ్డి ఆశ్రయించారు. దీంతో ఈ కేసులో రేవంత్ తదుపరి కార్యాచరణ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఏకంగా అప్పటి ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు ఈ కేసులో చిక్కుకోవడంతో తెలుగునాట కలకలం రేపింది. రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌తో చంద్రబాబు ఫోన్ కాల్ మాట్లాడిన ఆడియో ప్రకంపనలు సృష్టించింది.

# పేదల కడుపు కొడుతూ.. నిజంగా క్లాస్‌వార్ చేస్తుంది జగనే: పవన్ కల్యాణ్



మచిలీపట్నం: తెలుగుదేశం – జనసేన సంకీర్ణ ప్రభుత్వం వచ్చాక చేనేతలకు మంచిరోజులు వస్తాయని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. మచిలీపట్నంలోని సువర్ణ కల్యాణ మండపంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు.వివిధ వర్గాల ప్రజలు తరలివచ్చి అర్జీలు అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పేదల కడుపు కొడుతూ ముఖ్యమంత్రి జగన్ క్లాస్ వార్ చేస్తున్నారని దుయ్యబట్టారు."జగన్ అధికారం కోసం ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చారు. పాదయాత్రలో నోటికి ఏదొస్తే అది వాగ్దానం చేశారు. ఇప్పుడు అమలు చేయకుండా అందరినీ మోసం చేశారు. క్లాస్ వార్ అని మాట్లాడే జగన్ అసలు ఉద్దేశం ఏంటి? నిజంగా క్లాస్ వార్ చేస్తుంది జగనే. పేదలకు అండగా ఉండకుండా మాటలతో మోసం చేస్తున్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు భారం తప్ప, ప్రయోజనం లేదు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసే బాధ్యతను జనసేన తీసుకుంటుంది. వారికి న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తాను.జగన్ ప్రభుత్వం వచ్చాక ఎయిడెడ్ విద్యాసంస్థలు రద్దు చేశారు. అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వ కళాశాలల భూములను రియల్ ఎస్టేట్ కోణంలో చూస్తున్నారు. విద్యకు ప్రాధాన్యత అనేది జగన్ మాటలకే పరిమితమైంది.

# "పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం

## ఎన్నికల కమిషనర్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 03 :-భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరించే ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్ కుమార్ మీనాకు నివేదించారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి ఓటర్ల జాబితా పునః పరిశీలన 6, 7, 8 ఫామ్ ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, ఎపిక్ కార్డ్స్ జనరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 73,597 ఎపిక్ కార్డుల జనరేషన్ కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కు నివేదించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డి, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు పాల్గొన్నారు




# చంద్రబాబుపై వేధింపులు విడనాడకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు. - ఎమ్మెల్యే బి.వి.

ఎమ్మిగనూరు అక్టోబర్ 3 విభారె న్యూస్.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వేధింపులు విడనాడకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 3వార్డు యందు బాబుతో నేను కార్యక్రమం నిర్వహిస్తూ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు తీరును ప్రతి ఒక్కరికి తెలియ జేయడంతో పాటు బాబు షూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు తధ్యమని వైసీపీ పతనం ఖాయమని పేర్కొన్నారు. చంద్రబాబు అన్ని కేసుల నుండి కడిగిన ముత్యంలా బయటపడతారన్నారు.21వ రోజుకు చేరిన దీక్షలు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే బివి నాయకత్వంలో చేపట్టిన దీక్షలు 21వ రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలను మాజీ ఎమ్మెల్యే బివి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి సానుకూల పరిస్థితులను తట్టుకోలేక కేసుల్లో ఇరికించారన్నారు. జగన్ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి చర్యలు చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తురేగల్ నజీర్ అహ్మద్ సుందర్ రాజు రంగస్వామి గౌడ్ రాందాస్ గౌడ్ కటారి రాజేంద్ర మిఠాయి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

బుధవారం , 04-10-2023

## అంతుచిక్కని కమల వ్యూహం....

భారతీయ జనతా పార్టీ అంతరంగం అంతుచిక్కడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి వైఖరి సొంత పార్టీ శ్రేణులను విస్మయ పరుస్తోంది.తెలంగాణలో దూకుడుగా ఉన్న బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈటెల రాజేందర్ కు సైతం కీలక పదవి ఇచ్చారు. గతం కంటే బిజెపి పరిస్థితి మెరుగుపడిందా? అంటే అది కనిపించడం లేదు. ఎన్నికల సమీపించే కొద్దీ పార్టీ పరిస్థితి తీసికట్టుగా మారుతోంది. ఇక ఏపీలోనూ అదే పరిస్థితి. అదే కన్ఫ్యూజన్. రెండు చోట్ల అధికార పార్టీతో లోపయికారీ ఒప్పందం చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణలో బండి సంజయ్ మార్పు తర్వాత అద్భుతాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. అధికార బి ఆర్ ఎస్, విపక్ష కాంగ్రెస్ నుంచి బడా నేతలు క్యూ కడతారని ప్రచారం చేసుకున్నారు. కానీ మూడు నెలలు అవుతున్నా ఒక్కడంటే ఒక్క పెద్ద నేత సైతం చేరలేదు. గ్రౌండ్ లెవెల్ లో ఇతర పార్టీలో అవకాశం దక్కని వారు మాత్రమే బిజెపిలోకి వస్తున్నారు. అన్నింటికీ మించి బిజెపి నుంచి కీలక నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కనీసం తెలంగాణలో రెండో స్థానం వస్తాది అనుకున్నారు.. కానీ కనీసం మూడో ప్లేస్ లో ఎక్కడ ఉంటుందో తెలియని స్థితిలో బిజెపి ఉంది. ఈ తరుణంలో తెలంగాణ ఎన్నికల కోసం ఓ జంబో కమిటీని ఏర్పాటు చేశారు.వివిధ రాష్ట్రాలకు చెందిన బిజెపి కీలక నాయకులు, కేంద్ర మంత్రులతో బిజెపి హై కమాండ్ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఎన్నికల్లో అనుసరించాల్సిన తీరు, అభ్యర్థుల ఎంపిక, ఎలక్షన్ క్యాంపెయిన్ వంటి వాటిపై ఈ కమిటీ దృష్టి పెట్టనుంది. ఏపీ నుంచి బిజెపి మాజీ అధ్యక్షుడు సోమ వీర్రాజుకు ఈ కమిటీలో స్థానం దక్కడం విశేషం. అటు కర్ణాటక, తమిళనాడు, గోవాల నుంచి బిజెపి నాయకులకు ఈ కమిటీలో స్థానం దక్కింది. తెలంగాణ ఎన్నికల కమిటీలు ఇతర రాష్ట్రాల నాయకులకు చోటు ఇవ్వడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.తెలంగాణ బిజెపి అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్ ని తప్పించారు. ఆయన హయాంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బలోపేతం అయిందని ఒక టాక్ ఉండేది. వచ్చే ఎన్నికల్లో అధికారానికి వచ్చే అవకాశం ఉందని.. లేకుంటే ప్రధాన ప్రతి పక్ష స్థానం అయినా దక్కే ఛాన్స్ ఉందని టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా బండి సంజయ్ ను తప్పించి జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఏపీ అధ్యక్షుడుగా ఉన్న సోము వీర్రాజును తప్పించారు. ఆయనకు మాత్రం మొండి చేయి చూపారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల కమిటీలో సోము వీర్రాజుకు తీసుకున్నారు. బండి సంజయ్ ను ఎలా వినియోగించుకుంటారో తెలియడం లేదు. ఈ తరుణంలో తెలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మక తప్పిదానికి పాల్పడుతోందని విశ్లేషణలు వెలువడుతున్నాయిప్రధాని సమావేశానికి గైర్హాజరైన వారిలో ఆదిలాబాద్‌కు చెందిన బీజేపీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జీ వివేక్ వెంకటస్వామి, ఎం విజయశాంతి, మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జీ విజయరామారావు, ఏనుగు రవీందర్‌రెడ్డి ఉన్నారు.మోదీ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు జీ లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మరికొందరు నేతలు మాత్రమే పాల్గొన్నారు.ప్రధానమంత్రి సమావేశానికి ఇతర సీనియర్ నేతలు గైర్హాజరు కావడం ఖచ్చితంగా పార్టీకి తప్పుడు సంకేతాన్ని పంపిందని తెలంగాణ బీజేపీ నాయకుడు ఒకరు చెప్పారు. బాపురావు త్వరలో కాంగ్రెస్‌లోకి మారే అవకాశం ఉందని పార్టీలో చర్చ జరుగుతోంది. మోదీ పర్యటన సందర్భంగా అతడిని సంప్రదించడానికి ప్రయత్నించామని, కానీ అతను పార్టీకి అందుబాటులో రాలేదని అతని అనుచరులు కూడా సమావేశానికి రాలేదన్నారు. అటు ఏపీలోనూ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయం రకరకాల మలుపులు తిరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఊహించని రీతిలో అరెస్ట్ కావడం, ఆ తర్వాత జైలుకి వెళ్లడంతో రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును పరామర్శించడానికి వెళ్లిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొత్తుల ప్రకటన చేయడంతో ఏపీ రాజకీయాలు హాట్ హాట్‌గా మారిపోయాయి. అంతకుముందు చంద్రబాబు-పవన్ కళ్యాణ్ భేటీ అయినప్పటికీ పొత్తులపై ఎన్నికలప్పుడే నిర్ణయం తీసుకుంటామని చెప్పుకుంటూ వచ్చారు. అప్పటివరకూ రాష్ట్రాన్ని కాపాడటమే తమ లక్ష్యం అంటూ ఇరువురు నేతలు చెప్పుకొచ్చారు. దీంతో ఎవరికి వారే ఆయా పార్టీల తరపున కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చారు. ఇక పవన్ కళ్యాణ్ మాత్రం బీజేపీతో పొత్తు విషయంలో ఎలాంటి ప్రకటనలు చేయకపోయినా.. బీజేపీ నేతలు మాత్రం తాము జనసేనతోనే పొత్తులో ఉన్నామని చెప్పుకుంటూ వచ్చారు. టీడీపీతో పొత్తు ప్రకటన సందర్భంగా పవన్ కళ్యాణ్ కూడా బీజేపీ కలిసొస్తుందో.. లేదో.. చెప్పలేనని కూడా స్పష్టం చేశారు.

## "టిడిపి నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణల పై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి...



"విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 03:-నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూనంద్యాల టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి తన రాజకీయ లబ్ధి కోసం బొగ్గు లైన్ ప్రాంతంలోని పేద ప్రజలను అడ్డం పెట్టుకొని మభ్యపెట్టే మోసపు మాటలతో అసత్యపు ఆరోపణలు చేస్తూ రెచ్చ గొట్టే వైఖరి ఇకనైనా మానుకోవాలని, వాస్తవాలు తెలిసి కూడా తెలియనట్లు నటించడం సరికాదన్నారు...నంద్యాల పట్టణం బొగ్గు లైన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ కొరకు చేపడుతున్న చర్యలో భాగంగా ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి ముందుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని, బొగ్గు లైన్ ప్రాంతంలో దశాబ్దాల కాలం నుండి నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్న పేద ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 525 మందికి ఇళ్ల పట్టాలను ప్రభుత్వ అధికారుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.... అయితే టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి బొగ్గులైన ప్రాంతంలోని ప్రజల వద్దకు వెళ్లి ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన స్థలాలపై కోర్టులకు వెళ్లారని వారికి అబద్దపు మాటలు చెబుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్నారు... ఇదంతా రాజకీయ లబ్ధి కోసం భూమా బ్రహ్మానందరెడ్డి చేస్తున్న ప్రయత్నం అని ఎద్దేవా చేశారు. గాంధీనగర్ ప్రాంతంలో నాడు 15 లక్షలతో మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి, 25 లక్షలతో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి వారి సొంత నిధులతో పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం కోసం స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.... పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలపై కోర్టుకు వెళ్ళింది టిడిపి వారు కాదా అని సూటిగా ప్రశ్నించారు....బొగ్గు లైన్ ప్రాంతంలో రాజకీయం చేసేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రి ఫరూక్ కు మహిళలు మాట్లాడిన మాటలతో చుక్కెదురైందన్నారు. అక్కడి మహిళలు ఫరూక్ ను అడ్డుకొని మాట్లాడుతూ... తమకు పంపిణీ చేయాల్సిన ఇళ్లస్థలాలపై కోర్టుకు వెళ్ళింది మీరు కాదా అని సూటిగా ప్రశ్నించారని, ఇది నిజం కాదా... ఈ విషయం పై మాజీ మంత్రి ఫరూక్ సమాధానం చెప్పాల్సిందని ఎమ్మెల్యే కోరారు. పేద ప్రజలకు 5500 ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లను చేస్తుంటే టిడిపి వారు కోర్టులకు వెళ్లారని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో ప్రభుత్వ అధికారుల కృషి సహకారంతో తాము పేద ప్రజలకు ఇవ్వాల్సిన స్థలంపై కోర్టులో వేసిన కేసులను గెలిచామన్నారు. ఆ ప్రాంతంలోనే 3006 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు....టీడీపీ వారు మెడికల్ కళాశాల రాదని అబద్ధపు ప్రచారం చేస్తూ అనేక ఆరోపణలు చేశారని అయితే నేడు మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించి, అడ్మిషన్లు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. టిడిపి వారు మెడికల్ కళాశాల వారి హయాంలో వచ్చిందని చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారని ఇది ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. ఎవడో ఎలక్షన్ చేస్తే ఎవరో డబ్బులు పెట్టి గెలిపిస్తే గెలిచిన వాడివి నీకు ఏమి తెలుసని మాపై విమర్శలు చేస్తున్నావని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ప్రశ్నించారు... దమ్ముంటే మాట్లాడు సిగ్గు ఉంటే మాట్లాడుఆన్నావు నీవు ఎమ్మెల్యే అయిన తర్వాత ఏమి చేసావో చెప్పాలని సూటిగా భూమా బ్రహ్మానంద రెడ్డిని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం తాము పాటుపడుతుంటే కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం మీ పని అయిందని అన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు చేస్తుంటే జీర్ణించుకోలేక అనవసరపు ఆరోపణలు చేయడం టీడీపీ వారికి సరికాదన్నారు. పేదలకు మంచి జరుగుతుంటే అడ్డుకోవడం మానుకోవాలని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే మీకు ఉన్న సమస్య ఏమిటో స్పష్టంగా చెప్పాలని కోరారు. తాము బొగ్గు లైన్ నివాసితులకు పంపిణీ చేసిన స్థలాలపై కోర్టులో కేసు ఉందని టిడిపి వారు నిరూపించాలని చాలెంజ్ విసిరారు. టిడిపిలో ఎవరు వస్తారో రండి తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. బొగ్గు లైన్ ప్రాంత ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని, వారికి నివాస స్థలాలు అన్ని వసతులు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యత అని హామీ ఇచ్చారు. అలాగే ఇళ్లస్థలాలను పంపిణీ చేయడమే కాక వారికి ఇల్లు కట్టుకోవడానికి హౌసింగ్ లోన్లను అదనంగా పొదుపు సంఘం లో ఉన్నవారికి 35వేల రుణాలను అందించే కార్యక్రమం చేస్తామన్నారు. రాజకీయం కోసం ప్రజలను మభ్యపెట్టే విధానాలు మానుకోవాలని టిడిపి నాయకులకు హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ పాల్గొన్నారు...

## ప్రమాదకరంగా మారిన గుంతలు పూడ్చివేత





కోసిగి,అక్టోబర్ 04 (విభారె న్యూస్)కోసిగి ఆదోని ప్రధాన రోడ్డులో చాలా ప్రమాదకరంగా మారిన గుంతలను కోసిగి ఎంపిపి లవకుశ ఈ రన్న, కోసిగి సర్పంచ్ అయ్యమ్మ, వైసీపీ నాయకులు మణిక్యరాజు, రాజేశ్ లు గరుసు వేయించి మంగళవారం నాడు పూడ్చడం జరిగింది.గత కొద్దిరోజులుగా కోసిగి,ఆదోని రోడ్డులో కోసిగికి రెండుకిలోమీటర్ల దూరంలో రోడ్డు పై పెద్ద గుంతలు ఏర్పడి వాహన దారులకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది, గత వారం రోజులుగా మోటార్ సైకిళ్లు వస్తూ, పోతూ, ఇద్దరు, ముగ్గురు యువకులు అదుపుతప్పి గుంతలో పడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.మంగళవారం నాడు కూడా వేరుశెనగ సంచులతో కోసిగి నుండి ఆదోని వెళుతున్న బోలోరా వాహనం ఆగుంతల్లో బోల్తా పడడంతో ఒక్కసారిగా అరుపులు ,కేకలు వేశారు.చుట్టూ పక్కన పొలాలోని రైతులు వచ్చి సంచులు కింద ఉన్న రైతులను బయటికి తీశారు.కానీ ఎటువంటి ప్రాణనష్టం జరుగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..ఈ విషయమై వైసీపీ ఇంచార్జి మురళి రెడ్డికి తెలుపగా, వెంటనే ఎంపిపి ఈ రన్నకు, సర్పంచ్ అయ్యమ్మలకు ఫోన్ చేసి వెంటనే ప్రమాద కరంగా ఉన్న గుంతలను పూడిపించలని సూచించగా వారు వెంటనే ట్రాక్టర్లతో గరుసు తోలి పూడిపించడం జరిగింది.దీంతో అటుగా వెళుతున్న పలు వాహన దారులు గుంతలను పూడిపించిన ఇంఛార్జ్ మురళి రెడ్డి కి ఎంపిపి లవకుశ ఈ రన్నకు,సర్పంచ్ అయ్యమ్మ కు వైసీపీ నాయకులు మణిక్యరాజు కు రాజేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి పూర్తిగా ధ్వంసం అయిన ఆదోని,కోసిగి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలనికోరారు

### రేపే పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి

## ఎమ్మెల్యే బాలి నాగిరెడ్డి

పెద్దకడబూరు అక్టోబరు 03 : ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలము లోని హనుమాపురం గ్రామములో 05-10-2023 న ఉదయము 10 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రభుత్వ కార్యక్రమము నకు మరియు గ్రామము నందు నూతన గ్రామ సచివాలయం మరియు, నూతన వైఎస్సార్ రైతు భరోసా కేంద్ర భవనములను గౌరవ శ్రీ వై . బాలనాగి రెడ్డి గారు, శాసన సభ్యులు, మంత్రాలయం నియోజక వర్గం ప్రారంభోత్సవం చేయుటకు విచ్చేయుచున్నారు. కావున ఈ కార్య క్రమమునకు మండల అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, జెడ్ పి టి సి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, కో ఆప్టెడ్ సభ్యులు, మండల ప్రజా ప్రతినిదులు, సింగల్ విండో అధ్యకక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ తప్పకుండ హాజరు కావాలసినదిగా కోరడం జరిగింది

## ముష్టి 270 కోట్లకు చంద్రబాబు ఆశపడుతాడా.. నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

మంత్రాలయం, అక్టోబర్ 3, (విభారే న్యూస్) : ప్రజా ధనాన్ని ఎన్నో లక్షల కోట్లు ప్రజలకే అందించిన చంద్రబాబుకు ముష్టి రూ. 270 కోట్లకు ఆశపడుతాడా.. అని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు మద్దతుగా, నేను సైతం అంటూ.. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో బీసీ గర్జనలో భాగంగా , వాల్మీకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముందుగా వారు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్షాలు లేక, నదిలో నీళ్ళు లేక, లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి నీళ్ళు రాక రైతులు వేసిన మిరప పంట చేతికి రాక కన్నీళ్లు పెట్టుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కనబడవా ప్రశ్నించారు. రాబోయే నాలుగు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని రైతులను, ప్రజలను ఆదుకుంటామని అన్నారు. రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు రేపటి (గురువారం) నుంచి గ్రామ గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని అన్నారు. అలాగే పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరు వెంట ఉన్నారు, పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఉన్నారో అందరినీ గమనిస్తున్నానని, కష్టపడిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బీసీలను మోసం చేసిన జగన్‌బీసీలనే కాదు వాల్మీకి సోదరులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని వైయస్ జగన్మోహనరెడ్డి మోసం చేశారని రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు,గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఉన్న సమయంలో 13 జిల్లాలో 5 జిల్లాల వాల్మీకులు ఎస్టీలు గా ఉన్నారని, మిగతా ఆరు జిల్లాల్లో వాల్మీకులు బీసీలగా ఉన్నారని, జగన్మోహన్ రెడ్డి ఎందుకు వాల్మీకులను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రేపు టీడీపీ అధికారంలోకి వస్తే సత్యపాల్ కమిటీ వేసి అసెంబ్లీలో చర్చించి ఎస్టీలుగా గుర్తించి తీర్మానాన్ని ఆమోదించి పార్లమెంటు కు పంపించే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, నరవ రమకాంత్ రెడ్డి, దివాకర్ రెడ్డి,పన్నగ వెంకటేష్, చావిడి వెంకటేష్, మాధవరం అమరనాథరెడ్డి, విజయరామరెడ్డి, పవన్ కుమార్, రచ్చుమర్రి నరసింహులు, యోబు, చిదానంద,సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాబు గారు బయటకు వచ్చేవరకు పోరాటాలు ఆగవు....

**మన్నే సుబ్బారెడ్డి.21వ రోజు న నిరాహారదీక్ష లో కూర్చున్నా నల్లమేకలపల్లె గ్రామ టిడిపి నాయకులు**



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి :- అక్టోబర్ 3 నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో కొనసాగుతున్న దీక్ష 21వ రోజు చేరుకుంది ఈ కార్యక్రమానికి ప్యాపిలి మండలం, నల్లమేకలపల్లె గ్రామ నాయకులు, రైతులు రిలే నిరాహారదీక్షలుచేపట్టారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర సంఘీభావం తెలిపారు. దీక్ష లో కూర్చున్నా వారు: రాష్ట్ర టిడిపి తెలుగుయువత ఉపాధ్యక్షులు టి. రాజశేఖర్ నాయుడు, నంద్యాల జిల్లా రైతు ఉపాధ్యక్షులు బట్ట సత్యం, బట్ట రవి కుమార్, భువనేశ్వర్ నాయుడు,



నరసయ్య, బాల నరసింహులు, వెంకట రంగయ్య, సురేంద్ర నాయుడు, ప్రసాద్ నాయుడు, పుల్లారెడ్డి , యోగి, నరసప్ప, లక్ష్మణుడు, స్వామి, రమణ రెడ్డి, నాగేశ్వరరావు, రామాంజినేయులు, బట్ట చంద్ర, శర్వేస్వర నాయుడు, గోపాల్, రవికుమార్, కేశవ్ నాయుడు, రాజా నాయుడు, ప్రభాకర్ చౌదరి, హరి బాబు.సంఘీభావం తెలిపిన వారు:డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి,నంద్యాల జిల్లా టిడిపి రైతు కమిటీ కార్యదర్శి జలదుర్గం విష్ణు, అంకిరెడ్డి,డోన్ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్,డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, తాడురు రమణయ్య, మొదలగు వారు హాజరయ్యారు

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని



ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 3 విభారె న్యూస్:-రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి కోరారు మంగళవారం స్థానిక కీముల కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ నందు హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తోందని,వైద్యం చేయించుకోలేని వారు వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వమే ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డు ప్రజలను కోరారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షు, టౌన్ బ్యాంక్ చైర్మన్, కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి గారు రైతుల సంక్షేమానికి పెద్దపీట



విభారే న్యూస్ గోనెగండ్ల ప్రతినిధి×:- అక్టోబర్ 03 ప్రజా సంక్షేమంతో పాటు రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారు రైతుల వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని రైతులకు పొలాలకు నీళ్లు నిలువ చేసి రైతులకు నీళ్లను అందించే ఉద్దేశంతో ప్రాజెక్టు పనులు రిపేరు అవుతున్నాయని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారు అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు విచ్చేస్తున్నారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారు అన్నారు. కేంద్రమైన మండలంలోనీ గాజులదిన్నె ప్రాజెక్ట్ పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారు పరిశీలించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష.. పేద ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

కోసిగి,అక్టోబరు 03 (విభారె న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని కోసిగి ఎంపిపి లవకుశ ఈరన్న, తహశీల్దార్ రుద్రగౌడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ లు అన్నారు.మంగళవారం నాడు కోసిగిలోని 5 వ సచివాలయం కు సంబంధించి కోసిగి బాలుర హై స్కూల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించి 300 కి వైద్య పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేదల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని అన్నారు. పేదల ఇంటి దగ్గర కే పథకాలు, ఫించన్లు, రేషన్ సరుకులు, ఇప్పుడు జగనన్న సురక్ష, ఫ్యామిలీ డాక్టర్,ఆరోగ్య శ్రీ లాంటి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఒక మోడల్ ముఖ్యమంత్రి గా నిలిచిపోయారన్నారు. వైసీపీ ప్రభుత్వం, జగనన్న అందిస్తున్న వైద్య సదుపాయం తో పేద ప్రజల ఆరోగ్యానికి మరింత ధీమాగా ఉంటుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు మనోజ్ కుమార్, నజీర్ అమ్మద్, అభిరూప్, రజిత షమిఉల్లా. ఐసీడీఎస్ సూపర్వైజర్ క్యాతాయిని, ఆర్ ఐ తిక్కస్వామి, వైసీపీ గ్రామ నాయకులు మణిక్యరాజు ఉరుకుంద ఈరన్న దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ బుల్లి నరసిములు రాజేష్ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.పౌష్టికాహారం తోనే



సంపూర్ణ ఆరోగ్యంపౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, కోసిగి ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కోసిగి బాలుర హై స్కూల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ క్యాతాయిని ఆధ్వర్యంలో పౌష్ఠికాహారం కు సంబంధించి అన్ని రకాల వంటకాలు, ఆకుకూరలు, పండ్లు తదితర ఆహార ధాన్యాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈ స్టాల్స్ పై క్యాప్ కు వచ్చిన వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిరుదాన్యాల తోనే చిరుకాలం ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు.ఇందులో అంగన్వాడీ కార్యకర్తలు వరలక్మి, శైలేజ,భీమలింగమ్మ, దేవి, లత,సెక్టార్ లీడర్ లూసమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 03 విభారె న్యూస్:- జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ రక్ష అని జెడ్పిటిసి సభ్యురాలు మాధవి అన్నారు. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తహాశీల్దార్ రవీంద్రప్రసాద్, ఎంపీడీవో మధుసూదనరెడ్డి పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటర్లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న నరసాపురం తిమ్మనపల్లె, తిప్పారెడ్డిపల్లె గ్రామాల ప్రజలకు ప్రత్యేక వైద్యాధికారులు లక్ష్మీ ప్రసన్న గైనకాలజిస్ట్, దిలీప్ కుమార్ రెడ్డి ఆర్థోపెడిక్, అలాగే నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జయలక్ష్మి, డాక్టర్ బాబు, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రసాదు బీపీ షుగరు కంటి పరీక్షలు తోపాటు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని టాస్క్ ఫోర్స్ సభ్యులైన ఎఫ్డిపి నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి, ఏవో చంద్రశేఖర్ సందర్శించి వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ తో పాటు కౌంటర్లను సందర్శించి వైద్య శిబిరంలో పాల్గొన్న పేషంట్లతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరం నందు మాజీ సర్పంచ్ వైసీపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి , పంచాయతీ సెక్రటరీ ఎ. ప్రభాకర్ ,విఆర్వో జె. ఓబయ్య , వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల నాగరాజు ,సుద్దుల కిట్టు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి... ఏఐటీయూసీ.



ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 3 విభారె న్యూస్:-పట్టణంలో పలు పెట్రోల్ బంకుల్లో విధులను నిర్వహిస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేశ్, తిమ్మ గురుడు డిమాండ్ చేశారు.బంకులలో పనిచేస్తున్నవారికి కార్మికుల చట్టం వర్తింప చేయడం లేదని బంకు యజమానులపై కార్మిక శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్మిక శాఖ కార్యాలయం నందు వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలు ఇస్తూ, వారితో వెట్టిచాకిరి చేస్తున్నారని ఆరోపించారు.జీతాలు పెంచాలని కార్మికులు అడిగితే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారు అన్నారు.కార్మిక శాఖ అధికారులు విచారణ చేసి వారికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో వారి కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ సోమశేఖర్, సుంకన్న ,రవి తదితరులు పాల్గొన్నారు.

## దొంగల అరెస్టు, సొత్తు స్వాధీనం.

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 3, విభారె న్యూస్:-గత జూన్ నెలలో పట్టణంలో జరిగిన భారీ దొంగతనం కేసులో ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు పట్టణ పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక షరాఫ్ బజారులో రఘు అనే వ్యక్తికి చెందిన నగల దుకాణంలో 19. 6. 2023న షాపు గుమాస్తాన్ ఏ మార్చి రూపంతోమిది లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను చోరీ జరిగినట్లు దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను గుర్తించామని కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లా ఉషమని ప్రాంతానికి చెందిన ఉల్లిగప్ప అలియాస్ అంజి, కళ్యాణ్ నాయుడు లను రాయచూరు శివారు ప్రాంతంలో అరెస్టు చేయడం జరిగిందని వారి 69.6 గ్రాముల బంగారును స్వాధీనం చేసుకున్నామన్నారు

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం ఎంపీ. ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి :-నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ములసాగరం లో వున్న ఎమ్ ఎస్ నగర్ వై యస్ ఆర్ హార్బన్ హెల్త్ సెంటర్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నంద్యాల పార్లమెంట్ సభ్యులు,పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,ముస్లిం మైనారిటీ రాష్ట్ర సలహాదారుడు అబీబుల్లా, ప్రారంభించారు పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని మేము ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించి పోలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ...వారు మాట్లాడుతూ జగనన్న సురక్షతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందుతుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఐదు దశలుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. పట్టణం లో వై యస్ ఆర్ హార్బన్ హెల్త్ క్లినిక్ గ్రామంలోని విలేజ్ క్లినిక్ లో భాగంగా ఆశా వర్కర్లు, వాలంటీర్లు మమేకమై ప్రతి ఇంటిని జల్లెడపట్టి సర్వే చేసి ప్రతి ఇంట్లో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేస్తారని వివరించారు .అవసరాన్ని బట్టి యూరిన్ మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు కూడా చేస్తారని తెలిపారు. ఇలా ఏడు రకాల పరీక్షలు నిర్వహించి ప్రతి ఇంటికి లో ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ఒక నివేదిక ఇచ్చి ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎలా వినియోగించుకోవాలో, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తారన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి మందులు ఇవ్వడమే కాకుండా మ్యాపింగ్ చేసి ఫుడ్డు సప్లిమెంటేషన్ కోసం వాలంటీర్లు చర్యలు చేపడతారని తెలిపారు.అలాగే నంద్యాల నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ప్రజలకు ఉచిత విద్య వైద్యం అందిస్తున్న గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల కు మంచి చేస్తున్న వై యస్ ఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించలని కోరారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా , రాష్ట్ర దృశ్యకలాల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి , కౌన్సిలర్స్ అనురాధ, మనోరంజని, లక్ష్మీదేవి,మాజీ కౌ న్సలర్ పుల్లమ్మ,వైద్య అధికారులు అంకిరెడ్డి,మరియు వలేంటర్లు పాల్గొన్నారు

## పేదవాడి ఆరోగ్యానికి పెద్దపీట



మంత్రాలయం,అక్టోబర్,3,(విభారే న్యూస్ )పేదవాడి ఆరోగ్యానికి పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పలు స్టాల్స్ ను సందర్శించారు. వైద్య సేవల కోసం వచ్చిన వృద్ధులను, వికలాంగుల ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర శేఖర్, ఎంపిడిఓ మణిమంజరి, ఈవోపీఆర్డి ప్రభావతి, ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి, సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, ఏపీవో తిమ్మారెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, సచివాలయ మండల కో కన్వీనర్ వీకేసి. రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, నాయకులు కృష్ణ స్వామి, జనార్దన్ రెడ్డి, శివకుమార్, భాస్కర్, వీరారెడ్డి, మారెప్ప, సల్మాన్, కయ్యూన్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# "కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాన్ బర్తరఫ్ చేయాలి

## 'ఏఐటియుసి, ఏపీ రైతు సంఘం డిమాండ్

--" విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 03 :-మూడు వ్యవసాయ చట్టాలని రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలో రైతాంగం చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా లఖీంపూర్ లో రైతులు నిరసన ర్యాలీలో పాల్గొంటే నిరసన ర్యాలీని చెడగొట్టేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు రైతులపైకి కారును దూసుకెళ్లి ఏడు మంది మృతికి కారణమైనా నేటి వరకు కేంద్ర సహాయమంత్రిని భర్తరఫ్ చేయకపోవడం దుర్మార్గమని, రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు అక్టోబర్ 3న బ్లాక్ డే ను జరపాలని పిలుపులో భాగంగా నంద్యాలలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివబాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రను వెంటనే బర్తరఫ్ చేయాలని, అదేవిధంగా ఆయన కొడుకుపై చర్య తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆటో కార్మికులు జిలాన్, మురళి, వెంకటేశ్వరరెడ్డి, సిద్దయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



పెద్దకడబూరు అక్టోబరు 03: ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలో ఆయుస్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన - వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య సంరక్షణ పథకం కింద గుర్తింపు కార్డులను మంగళవారం పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంబళం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అధికారులు వీరేంద్ర గౌడ్, ప్రభాకర్, శాంతిజ్యోతి మాట్లాడుతూ ఈ పథకం కింద రూ. 5 లక్షలు ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చునని స్పష్టం చేశారు. ఇది పేదలకు వరంలాంటిదన్నారు.

## జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయండి.

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు.**



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 విభారె న్యూస్. జిల్లా కాంగ్రెస్ అనుబంధ విభాగం యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ఈరోజు పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమీ ఉల్లా కి సూచించారు. జిల్లాలో అనుబంధ సంస్థలతోపాటు యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువ సైనికులు పనిచేయాలని, మీకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమరికి తెలియజేయాలని కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షమీవుల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎం నాగ మధు యాదవ్, ఎన్ ఎస్ యు ఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంగళవారం ను పురస్కరించుకొని సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 03 విభారె న్యూస్.పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో మంగళవారం ను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రాతః కాలంలోనే అమ్మవారికి అభిషేకం అర్చన పూల అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకుపాత్రులైనారు.అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు.తదుపరి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

# మోడీ ప్రభుత్వ వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి.

**- రైతు కార్మిక సంఘాల నాయకులు**




ఎమ్మిగనూరు అక్టోబర్ 3 విభారె న్యూస్.మోడీ ప్రభుత్వ వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని వామపక్ష రైతు కార్మిక సంఘ నాయకులు గోవిందు హనుమంతు పంపన్న గౌడ్ రాజు సత్తన్న సంజీవ కోరారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కేంద్ర కార్మికులు సమన్యా కమిటీ పిలుపుమేరకు బ్లాక్ డే నిరసన ఎమ్మార్వో ఆఫీస్ నుంచి వైయస్సార్ సర్కిల్ సోమప్ప సర్కిల్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులపై కాల్పులు జరిపి రైతుల ప్రాణాలను బలి తీసుకున్న ఘటనకు బాధ్యుడైన మంత్రిని బర్త్ రఫ్ చేయనందుకు నిరసనగా దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.రైతులు, పేదలు,కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు.బ్యాంకులలోని లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు ఉదారంగా అందజేస్తూ,ఈ 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.12 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణమాఫీ చేసిందని చెప్పారు.వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మోడీ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేయడం కాదు.. రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓడరేవులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ సంస్థలు, రైల్వే, బొగ్గు గనులు, చివరకు ఆదివాసి, గిరిజనుల అటవీ భూములపై హక్కులను హరిస్తూ తాజాగా అటవీ చట్టానికి సవరణ పాస్ చేసిందని విమర్శించారు. ఈ చర్యలన్నీ కార్పొరేట్లకు ప్రత్యేకంగా మోడి మానస పుత్రుడు గౌతమ్ అదానీని ప్రపంచ కుబేరులలో మొదటి స్థానానికి చేర్చేందుకు దోహదపడ్డాయన్నారు.సామాన్య ప్రజలపైన పన్నుల భారాన్ని పెంచుతూ,కార్పొరేట్లకు ఐ.టి,ఎక్సైజ్, కస్టమ్స్,కార్పొరేట్ టాక్స్ ల పైన లక్షలాది కోట్ల రూపాయల రాయితీలను ఇస్తున్నదని అన్నారు. మరోవైపు కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. ఫలితంగా బలహీన వర్గాల ప్రజల ఉపాధికి నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్లకు లాభాలు పెంచి ప్రజల సంపదలు లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.2021 అక్టోబర్ 3న ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని లకింపూర్ ఖేరిలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులను కార్లతో తొక్కించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు నలుగురు రైతు ఉద్యమకారులను అత్యంత దారుణంగా, హత్య చేయడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని దేశవ్యాప్తంగా రైతాంగం ముక్తకంఠంతో డిమాండ్ చేసినా కేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మారణకాండకు కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా ను,బిజెపి గుండాలను శిక్షించకుండా వదిలేయడం దుర్మార్గమన్నారు.ఢిల్లీ రైతాంగం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం వెంటనే తీసుకురావాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా లకింపూర్ ఖేరి మారణకాండ కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి పదవి నుండి తొలగించాలని, అతని కుమారుడను, బిజెపి గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ బ్లాక్ డే నిరసన కార్యక్రమానికి రైతు సంఘాలు కార్మిక సంఘాలు యువజన సంఘం నాయకులు లక్ష్మీనరసయ్య, అబ్దుల్, ప్రసాద్ , బాలు రాజు, రాముడు, సురేష్, జబ్బార్ వీరేష్ సుంకన్న రామాంజనేయులు భీమన్న నాగప్ప తదితరులు భాషా, రాజు, రాముడు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గుడి చేతుల్లో రాష్ట్రం ఏమౌతుందో.. బీసీ గర్జనలో సోమశెట్టి వెంకటేశ్వర్లు



మంత్రాలయం, అక్టోబర్ 3,(విభారే న్యూస్) : దుర్మార్గుడి చేతిలో మన రాష్ట్రం ఏమౌతుందో నని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం మంత్రాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ గర్జన సభలో వాల్మీకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వారు వాల్మీకి సోదరులు, టీడీపీ శ్రేణులతో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీమఠం ముఖద్వారం ఆర్చ్ వద్ద ఉన్న శ్రీరాముని విగ్రహానికి, శ్రీ రాఘవేంద్ర స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రబాబు వెంటనే విడుదల కావాలని కోరుకున్నారు. అనంతరం రాఘవేంద్ర కూడలిలో ఏర్పాటు చేసిన బీసీ గర్జన వాల్మీకి సభలో ఆయన మాట్లాడుతూ, 16 నెలలు జైల్లో ఉన్న దుర్మార్గుడిని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసుకుని తప్పు చేశామని ప్రజలకు వివరించారు. 70 దేశాల్లో మంచితనాన్ని గుర్తించి ప్రధాని కన్నా ఎక్కువ మన్ననలు పొందిన వ్యక్తి చంద్రబాబు ఒక్కరే అన్నారు. జగన్మోహన్ రెడ్డి నీవు చంద్రబాబు అనే అగ్గిని ముట్టుకున్నావు నీవు చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తావని హెచ్చరించారు . వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలోని వాల్మీకి సోదరులు అత్యధిక మెజార్టీతో తిక్కారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. దీక్షకు మద్దతుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు సుధీర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చిన్న బసప్ప, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, అశోక్ రెడ్డి, చిన్న తుంబలం వీరేష్ గౌడ్, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మారెప్ప, యోబు, మైనార్టీ నాయకులు టిప్పు సుల్తాన్, వగరురూ అబ్దుల్, కోస్గి హుస్సేన్ సాబ్ సాగునూరు ఉలిగయ్య, రాగన్న, భాస్కర్ రెడ్డి, పవన్ కుమార్, మేకల నరసింహులు, శివ, రామకృష్ణ సంఘీభావం తెలిపారు.

# కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను తక్షణమే పదవి నుండి తొలగించాలి :- సీఐటీయూ , రైతు సంఘం డిమాండ్




విభరే న్యూస్ డోన్ ప్రతినిధి:-అక్టోబర్3 మంగళవారం 2021అక్టోబర్ 3న లఖీంపూర్ ఖేరి లో రైతుల హత్యాకాండలో ప్రధాన కుట్రధారైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను తక్షణమే పదవి నుంచి తొలగించి విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల అధ్యక్షులు పి. రామాంజనేయులు,రైతు సంఘం ఉపాధ్యక్షులు బి.నాగన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని బేతంచెర్ల సర్కిల్ నందు సిఐటియు,రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా లఖీంపూర్ ఖేరిలో అఖిల భారత రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ పైకి కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా కారును పోనిచ్చి నలుగురు రైతుల మరణాలకు కారణమయ్యారని రైతుల ఆందోళనలను అణిచి వేయడానికి బిజెపి పన్నిన కుట్రలో వీరు ప్రధాన భూమిక పోషించారని విమర్శించారు.గత రెండేళ్లలో ప్రధాని మోడీ అజయ్ మిశ్రాను డిస్మిస్ చేయడం గాని,రాజీనామా చేయాలని కోరడం గానీ జరగలేదని ఎఫ్ ఐ ఆర్ లో మంత్రి పేరు ఉన్నప్పటికీ మోడీ వారిని రక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు జోక్యం తర్వాతనే యూపీ ప్రభుత్వం ఆశిష్ మిశ్రా ఇతర నిందితులను అదుపులోకి తీసుకున్నదని,అయితే వారితోపాటు అమాయక రైతులను కూడా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య రీతిలో ఉద్యమాలు జరుపుతున్న వారిపై జరిగే అణచి వేత చర్యలకు నిరసనగా అఖిల భారత రైతు సంఘాలు,కార్మిక సంఘాలు,ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా నేడు బ్లాక్ డేను పాటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల సందర్భంగా రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఇప్పటికైనా ఉప సంహరించుకోవాలని లేనియెడల కార్మిక,రైతు సంఘాలను ఏక తాటిపైకి తెచ్చి ఉద్యమాలను ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,మధు,వెంకటేశ్వర్ రెడ్డి,సూరన్న,బాబు,సుధాకర్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మండలానికి 900 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరి



ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 03 విభారె న్యూస్ :- మండలానికి 900 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరైనట్లు ఏవో కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రబి సీజన్ కు సంబంధించి 40 శాతం సబ్సిడీపై విత్తనాలు వచ్చాయన్నారు. క్వింటాల్ ధర రూ.8100 కాగా 40 శాతం సబ్సిడీ రూ.3240 పోగా, రైతుకి క్వింటాల్ కి రూ.4860 ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనగ విత్తనము జేజి-11 రకాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. శనగ విత్తనాలు కావలసిన రైతులు తమ రైతు భరోసా కేంద్రాల నందు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ తీసుకుని వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రైతులు తీసుకున్న శనగ విత్తనాలను కచ్చితంగా పంట సాగు చేసి ఈ క్రాప్ చేసుకోవాలన్నారు.

## ప్రయాణీకులకు లక్కీ డిప్ బహుమతులు

.కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగం,కర్నూల్-2 డిపో వారు కర్నూల్-లద్దగిరి రూట్ నందు 04.09.2023 నుండి గిఫ్ట్ స్కీం ను ప్రారంభించిన విషయం విదితమే.ఆ రూట్ నందు బస్సు ఎక్కిన ప్రయాణీకులు వారి టికెట్ వెనుక వారి పేరు మరియు ఫోన్ నెంబర్ వ్రాసి ఆ బాక్స్ నందు వేస్తే,ప్రతి నెల 1 వ తేదీ మరియు 16 వ తేదీన లక్కీ డిప్ ద్వారా డ్రా తీసి, డ్రా లో వచ్చిన వారికి ఇద్దరికి ఆకర్షణీయమైన బహుమతులు ఇస్తున్న విషయమే కూడా విదితమే. తేది : 16.09.2023 నుండి 30.09.2023 వరకు కర్నూల్-లద్దగిరి రూట్ నందు ప్రయాణించిన ప్రయాణీకుల టిక్కెట్ల నెంబర్లను లక్కీ డిప్ తీయగా క్రింది ప్రయాణీకులకు బహుమతి లభించిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. 1) యం.శ్రీధరమూర్తి యాదవ్ 2) శ్రీమతి రేష్మ బేగం 3) శ్రీమతి సుహానాకావున ఇతర ప్రయాణికులు కూడా ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా వారు కోరుతున్నారు.



# వాల్మీకులను మోసం చేసిన గజదొంగ జగన్

## 23వ రోజు వాల్మీకుల దీక్షలో పాల్గొన్న నరవ రమా కాంత్ రెడ్డి

పెద్దకడబూరు అక్టోబరు 03: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల తెదేపా పెద్దకడబూరు మండలం కన్వీనర్ బస్సుల దొడ్డి ఈరన్న తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి మంత్రాలయం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పాలకుర్తి తిక్కా రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని విజన్ ఉన్న నాయకుడు మా తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు అని వైసిపి నాయకులు ఎన్ని కుట్రలు చేసిన కడిగిన ఆణిముత్యంలా బయటికి వస్తాడు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు మంత్రాలయంలో చంద్రబాబు మద్దతుగా మేము సైతం అంటూ 23 వ రోజు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో మంత్రాలయం నియోజకవర్గం వాల్మీకి బోయ సోదరులు కూర్చున్నారు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, వాల్మీకి మహర్షి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు ముందుగా శ్రీ రాఘవేంద్ర



సర్కిల్ నుండి వాల్మికి మహర్షి విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి చంద్రబాబు మద్దతుగా నినాదాలు చేశారు కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**